# కౌలలంపూర్ నుండి బీజింగ్ వెళ్తూ అదృశ్యమైన మలేషియాన్ ఎయిర్ లైన్స్ విమానము

మార్చ్ 9, 2014

కౌలలంపూర్ నుండి బీజింగ్ వెళ్తూ అదృశ్యమైన మలేషియాన్ ఎయిర్ లైన్స్ విమానము గురించి వస్తున్న అన్నీ వివరాలని భారత ప్రభుత్వము చాలా దగ్గరగా గమనిస్తున్నది. విమాన ప్రయాణికులలో ఐదుగురు భారతీయులు ఉన్నారు. నిన్నటి నుండే, మలేసియా లో వున్న భారత హై కమిషన్ మరియు చైనా ఇంకా డిపిఆర్‌కే లో వున్న భారత ఎంబసీలు ఆ విమానములో వున్న ఐదుగురు భారతీయుల బంధువులతో మాట్లాడి, వారికి పూర్తి సహాయము మరియు మద్దతు హామీ ఇచ్చారు. మలేసియా లో వున్న భారత హై కమిషన్ సంబంధిత మలేసియా అధికారులతో ఈ విషయమై నిరంతర కాంటాక్ట్ లో వున్నారు. మా యొక్క ఆలోచనలు మరియు ప్రార్థనలు ఆ విమాన ప్రయాణికుల కుటుంబులతో వున్నాయి మరియు ఆ ప్రయాణికుల కొరకు మేము ప్రార్థిస్తున్నాము. అదృశ్యమైన విమానమును వెదికెందుకు మలేసియా ప్రభుత్వము చేస్తున్న కృషిని మేము మెచ్చుకొంటున్నాము.